## క్లుప్తంగా

### పశుదాణా పంపిణీ



పొదలకూరు: తుఫాన్ కారణంగా నష్టపోయిన మండలంలోని విరువూరు పాడి రైతులకు ప్రభుత్వం ఉచితంగా గురువారం పశు దాణాను పంపిణీ చేసింది. జేసీఎస్ కన్వీనర్, మాజీ సర్పంచ్ బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పాడిరైతులకు అండగా నిలించిందన్నారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ సి.మురళీకృష్ణారెడ్డి, సర్పంచ్ జగన్‌మోహన్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కొల్లి రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్రాల పరిశీలన



బుచ్చిరెడ్డిపాళెం రూరల్: మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కేంద్రాలను పరిశీలించినట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

### ట్యాబ్‌ల పంపిణీ నేడు

కోవూరు: పట్టణంలోని పచ్చిపాల రామనాథమ్మ బాలికోన్నత పాఠశాలలో కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేయడం జరుగుతుందని డీఏబీ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

### అన్ని రంగాల్లో అభివృద్ధి



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

కోవూరు: నరేంద్రమోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో దూసుకెళ్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సి.వంశీధర్ రెడ్డి తెలిపారు. కోవూరులోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముగింపు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రధానమంత్రి అయ్యాక పేద ప్రజల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కరోనా సమయంలో అండగా నిలిచారన్నారు. రైతులకు పెట్టుబడి సాయం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీహరి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు ఎం.రాధాకృష్ణ, పార్టీ మండలాధ్యక్షుడు వై.రఘురామయ్య, నేతలు చక్రవర్తి, సుబ్బారావు, అధికారులు పాల్గొన్నారు.

### కామాక్షితాయి సేవలో పోలా భాస్కర్

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: జొన్నవాడలో కొలువైన మల్లికార్జున సమేత కామాక్షితాయి అమ్మవారిని ప్రభుత్వ జనరల్ సర్వీసెస్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ పోలా భాస్కర్ గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యంనాయుడు పాల్గొన్నారు.

### బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఏఎంసీ చైర్మన్

కోవూరు: కోవూరులోని ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన చెమ్మనూర్ క్రెడిట్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్ బ్యాంక్ సేవలను ఖాతాదారులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి అన్నారు. గురువారం బ్యాంక్‌ను ఆయన ప్రారంభించారు. లాకర్ గదిని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా కార్యదర్శి సాయియశ్వంత్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బందితో పాటు శ్రీనివాసులురెడ్డి, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# జననేత.. సంక్షేమ ప్రదాత

**సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను గురువారం సర్వేపల్లి, కోవూరు నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. జననేత పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించి అండగా నిలిచారని వైఎస్సార్‌సీపీ నాయకులు కొనియాడారు. కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. సేవా కార్యక్రమాలు విస్తృతంగా జరిగాయి.**

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ పరిధిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ కేక్ కట్ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రజలంతా సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహుల్, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

- నగర పంచాయతీ పరిధిలోని మూడో వార్డు ఇస్కపాళెంలో యర్రంరెడ్డి యువసేన ఆధ్వర్యంలో సీఎం పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. నాయకులు కోడూరు మధుసూదన్‌రెడ్డి, ఆదిశేషయ్య, చలపతి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.
- విడవలూరు: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం సీఎం జన్మదిన వేడుకలు జరిగాయి. జెడ్పీటీసీ తుమ్మల లక్ష్మయ్య, ఎంపీపీ భవానమ్మ, సర్పంచ్ ప్రవీణ్ కేక్ కట్ చేశారు. మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్‌రెడ్డి, మండల గౌరవాధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పాశం శ్రీహరిరెడ్డి, కోడూరు వెంకటశేషారెడ్డి, ఇనగంటి సురేంద్రరెడ్డి, బుచ్చింగారి తిరుపతయ్య, యేనేటి ప్రసాద్, మల్లికార్జున, శ్రీధర్, జనార్దన్, వైస్ ఎంపీపీ ఆవుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.
- ముత్తుకూరు: 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి అవుతారని ఆ పార్టీ నాయకులు తెలిపారు. ముత్తుకూరు పార్టీ కార్యాలయంలో సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఎంపీపీ గండవరం సుగుణ, జెడ్పీటీసీ సభ్యుడు బందెల వెంకటరమణయ్య, ఎంపీటీసీ సభ్యుడు షేక్ నవీద్, నాయకులు కె.లక్ష్మణరెడ్డి, నడవడి ముత్యంగౌడ్, బైనా రామయ్య, షేక్ రహీం, టి.రాజా తదితరులు పాల్గొని మాట్లాడారు.



బుచ్చిరెడ్డిపాళెం: కేక్ కట్ చేస్తున్న చైర్‌పర్సన్ సుప్రజ

- పొదలకూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్థానిక పంచాయతీ బస్టాండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం ఫ్లెక్సీని ఏర్పాటు చేసి భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు చేశారు. పార్టీ మండల కన్వీనర్ పెదమల్లు రమణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు తెనాలి నిర్మలమ్మ మాట్లాడుతూ సంక్షేమ సారథిగా ముఖ్యమంత్రి పేద ప్రజల గుండెల్లో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, నాయకులు వూకోటి లక్ష్మీనారాయణ, ఎస్కే అంజాద్, ఎం.సతీష్‌కుమార్‌రెడ్డి, సోమా భాస్కర్, ఎం.శేఖర్‌బాబు, డి.విజయభాస్కర్‌రెడ్డి, హేమంత్, ఖాదర్, ఎం.రవికుమార్, వి.శ్రీనివాసులుగౌడ్, కె.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- మనుబోలు: మండలంలోని మనుబోలు, జట్లకొండూరు తదితర గ్రామాల్లో సీఎం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట మనుబోలు వైఎస్సార్ సర్కిల్ వద్ద కేక్ కట్ చేశారు. జట్ల కొండూరు జ్యోతినగర్‌లో ఉప సర్పంచ్ ఆవుల తులసీరామ్ చిన్నారులతో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజలందరి ఆశీస్సులతో ఆయన మరోసారి సీఎం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమాలలో నాయకులు చిట్టమూరు అజయ్‌రెడ్డి, దాసరి భాస్కర్‌గౌడ్, అనమాల ప్రభాకర్‌రెడ్డి, ముంగర రవీందర్‌రెడ్డి, దాసరి మహేంద్రవర్మ, చల్లా నవకోటి, గుంజి రమేష్, చలగల దయాకర్, కేవీఆర్ గౌడ్, కోటేశ్వరగౌడ్, సుధాకర్‌రెడ్డి, రంగారెడ్డి, హరనాథ్‌రెడ్డి, గిరి తదితరులు పాల్గొన్నారు.
- వెంకటాచలం: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య అన్నారు. మండల కేంద్రమైన వెంకటాచలంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెంకటశేషయ్య కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచి పెట్టారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హామీలను నూరుశాతం అమలు చేసిన ఘనత రాష్ట్ర చరిత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు నాటకం శ్రీనివాసులు, చీకుర్తి నరసయ్య, హుస్సేన్, నరేష్ నాయుడు, తాటిపర్తి సురేష్, ఉప్పు అశోక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



విడవలూరులో..

- ఇందుకూరుపేట: కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనలతో మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కుడితిపాళెంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. వంది మంది రక్తదానం చేశారు. దాతలను శ్రీనివాసులురెడ్డితోపాటు స్థానిక నాయకుడు ఉదయకుమార్‌రెడ్డి అభినందించారు. తొలుత భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరామిరెడ్డి, దేవిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, మెట్టా రామసుబ్బారెడ్డి, ఎస్కే సాబ్జాన్, ఆమూరి సుధాకర్, కుడితిపాళెం సర్పంచ్ నాయుడు సురేష్, గంగపట్నం సర్పంచ్ నిరంజన్, సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కొరుటూరులో స్థానిక నాయకుడు షేక్ షబ్బీర్, పామంజి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.
- తోటపల్లిగూడూరు: సీఎం జన్మదిన వేడుకలను వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఆకుల మధు ఆధ్వర్యంలో నరుకూరు సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మన్నెం చిరంజీవులగౌడ్, జిల్లా కార్యదర్శి ఆకుల మధు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు చెరుకూరు శ్రీనివాసులునాయుడు, విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి జానా జగదీష్, నాయకులు ఆకుల నవీన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



ముత్తుకూరులో..



పొదలకూరు మండలంలో వేడుకలు



మనుబోలులో..

- కొడవలూరు: మండలంలోని నార్తురాజుపాళెం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో అన్ని వర్గాల వారు సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జీ.జ్యోతి, సర్పంచ్‌లు బి.సుప్రియ, ఎం.రంగారెడ్డి, ఎస్.శ్రీనివాసులు, ఎస్.సునీల్‌కుమార్, విజయ డెయిరీ డైరెక్టర్ ఐ.సునీల్‌రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ కె.శ్రీనివాసులు, నాయకులు ఎ.మోహన్‌కృష్ణ, కాకి సుమన్, ఎన్.మాణిక్యరావు, తాటిపర్తి భాస్కర్, ఆర్.రాజేష్‌రెడ్డి, డి.సాయిరెడ్డి, ఎం.నరసారెడ్డి, ఎండీ కరిముల్లా, బొచ్చు శ్రీనివాసులు పాల్గొన్నారు.



వెంకటాచలంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో..



ఇందుకూరుపేట : రక్తదాన శిబిరంలో పాల్గొన్న శ్రీనివాసులురెడ్డి తదితరులు



నరుకూరు సెంటర్‌లో..



కొడవలూరు: కేక్ కట్ చేస్తున్న చలపతిరావు

### మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్

కోవూరు: కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రశ్నపత్రాలను మండల విద్యాశాఖ అధికారి–2 వై.వెంచులక్ష్మమ్మ ఆవిష్కరించి వివిధ పాఠశాలల నిర్వాహకులకు అందజేశారు. విజేతలను జిల్లాస్థాయికి పంపడం జరుగుతుందని జేవీవీ నాయకులు తెలిపారు.

### సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలి

కోవూరు: స్థానిక పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ–2 వై.వెంచులక్ష్మమ్మ విద్యార్థులు సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి, జేబీఆర్ సైన్స్ ఉపాధ్యాయుడు డాక్టర్ ఖాదర్‌బాషా తదితరులు ప్రసంగించారు. జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన రెండు ప్రయోగాలు జిల్లా స్థాయికి ఎంపికయ్యాయి. టీచర్లు కె.భారతి, ఈ.రాజేశ్వరి పాల్గొన్నారు.

### నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ఇందుకూరుపేట: మండలంలోని నిడిముసలి గ్రామంలో ఉన్న షిర్డీ సాయిబాబా మందిరంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆలయ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నాయకుడు దువ్వూరు మధుసూదన్‌రెడ్డి గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణకర్త విడవలూరు నారాయ్య, నక్కా హరి, విడవలూరు వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

### పార్వతమ్మ దొరువు ఆక్రమణను అడ్డుకోండి

ఇందుకూరుపేట: మండలంలోని నరసాపురం పంచాయతీ పరిధిలో గంగపట్నం క్రాస్‌రోడ్డు సమీపాన ఉన్న పార్వతమ్మ దొరువు ఆక్రమణను అధికారులు అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ మండలంలోని నరసాపురం గ్రామస్తులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ మైపాడు – నెల్లూరు ప్రధాన రహదారి పక్కన ఒకప్పుడు ఈ దొరువు సుమారు ఎకరాకు పైగా ఉండగా ఇప్పుడు 30 సెంట్లకు చేరిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తాతా సురేంద్ర, గంపల అనిల్, చక్రవర్తి, రమేష్, రఘురామయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు అండగా సీఎం జగన్



మంత్రి కాకాణితో పదవులు పొందిన బీసీ నేతలు



కాకాణికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

మనుబోలు: బీసీలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉన్నారని, పార్టీ పదవుల్లో వారికి ప్రాధాన్యం ఇచ్చారని బీసీ సేవాదళ్ జిల్లా కార్యదర్శిగా ఎంపికైన గుంజి రమేష్ అన్నారు. మండలంలోని నలుగురు బీసీలకు పదవులు దక్కాయి. ప్రచార విభాగం కార్యదర్శిగా దాసరి మహేంద్రవర్మ, బీసీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీగా గుమ్మడి వెంకటసుబ్బయ్య, జాయింట్ సెక్రటరీగా చల్లా నవకోటి నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో వారు బుధవారం రాత్రి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు.

- పొదలకూరు: మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని వైఎస్సార్‌సీపీ జిల్లా యూత్ విభాగం సెక్రటరీగా ఎంపికైన రావుల ఇంద్రసేన్‌గౌడ్ గురువారం క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో బిరదవోలు ఎంపీటీసీ సభ్యుడు రావుల దశరథరామయ్యగౌడ్, వెన్నపూస దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు అమ్మవారిపాళెం విద్యార్థిని

పొదలకూరు : రాష్ట్రస్థాయి కౌశల్ సైన్స్ పోటీలకు మండలంలోని అమ్మవారిపాళెం జెడ్పీహైస్కూల్ టెన్త్ విద్యార్థిని వి.కుసుమ ఎంపికయ్యారు. భారతీయ విజ్ఞాన మండలి ప్రతి ఏడాది కౌశల్ సైన్స్ పోటీలను నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా పర్యావరణ హిత జీవన విధానం అనే అంశంపై గంగవరం గీతాంజలి ఇంజినీరింగ్ కాలేజీలో గురువారం కౌశల్ పోటీలు నిర్వహించగా విద్యార్థిని వి.కుసుమ ప్రజెంటేషన్ ఇచ్చి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం విజయకుమార్ పేర్కొన్నారు. ఈనెల 30వ తేదీ విజయవాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి కౌశల్ పోటీల్లో కుసుమ పాల్గొంటుందని వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థిని కుసుమను గురువారం హెచ్‌ఎం విజయకుమార్, ఉపాధ్యాయులు పాఠశాలలో అభినందించారు.



కుసుమను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

## ‘ఆడుదాం ఆంధ్రా’ ఏర్పాట్ల పరిశీలన

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ‘ఆడుదాం ఆంధ్రా’ టోర్నమెంట్ ఏర్పాట్లను నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ పరిశీలించారు. స్థానిక ఏసీ సుబ్బారెడ్డి క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను అధికారులతో కలిసి కమిషనర్ గురువారం పరిశీలించారు. ఈ నెల 26వ తేదీ నుంచి జరిగే పోటీల్లో క్రీడాకారులు, వీక్షకులకు అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇండోర్, ఔట్‌డోర్ క్రీడల నిర్వహణకు అవసరమైన క్రీడా పరికరాలు, మైదానాల్లో ఏర్పాట్లు, స్టేడియం ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణ పనులు, క్రీడాకారులకు అవసరమైన వసతులు, రవాణా, ఆహార పానీయాలు, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ చిరంజీవి, డీఆర్‌డీఏ సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లపై చర్చిస్తున్న కమిషనర్ వికాస్ మర్మత్

### నగదు చోరీ

నెల్లూరు(క్రైమ్): మూలాపేట రాజాగారివీధిలోని ఉన్న అమ్మవారి ఆలయంలో గురువారం తెల్లవారుజామున దొంగలు పడ్డారు. ఆలయంలోని హుండీని అపహరించుకెళ్లారు. ఆలయ కమిటీ ఫిర్యాదు మేరకు చిన్నబజారు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. హుండీలో రూ.15 వేలకు పైగా నగదు ఉన్నట్లు ఆలయ కమిటీ పేర్కొన్నారు.

### వెంకటేశ్వరాలయంలో ధనుర్మాస పూజలు

పొదలకూరు: పట్టణంలోని శ్రీలక్ష్మి గోదా సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం తెల్లవారుజామున ధనుర్మాస పూజలను అర్చకులు నిర్వహించారు. భక్తుల గోత్ర నామాలతో ప్రత్యేకపూజలను ఏర్పాటు చేశారు. స్వామికి ధనుర్మాసం ఎంతో ప్రీతిపాత్రమైనది కావడంతో ప్రతినిత్యం తిరుప్పావై ఉంటుందని దేవస్థానం నిర్వాహకులు వెల్లడించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

పొదలకూరు: జనవిజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాలు – 2023 పేరుతో గురువారం నిర్వహించిన మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో పట్టణంలోని విజేత ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. మొత్తం 12 పాఠశాలల నుంచి గ్రూపునకు ముగ్గురు చొప్పున 36 మంది పాల్గొన్నారు. విజేత స్కూల్ విద్యార్థులు లితినేష్, యువశ్రీ, గిరిధర్ ప్రథమ స్థానంలో నిలిచారు. సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారిని అభినందించింది.

### బాబా మందిరంలో పూజలు

పొదలకూరు: పట్టణంలోని షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం విశేష పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం భక్తుల భజనలు, రాత్రి స్వామి పల్లకిసేవ జరిపారు.

### కోడిపందేలపై సెబ్ దాడులు

మనుబోలు: మండలంలోని వడ్లపూడి చెరువులో కోడిపందేల స్థావరంపై సెబ్ అధికారులు గురువారం దాడి చేసి జూదరులను అదుపులోకి తీసుకున్నారు. సెబ్ సీఐ వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో దాడులు జరిగియి. ఆరుగురు పందెం రాయుళ్లను పట్టుకుని వారి నుంచి రూ.1,500 నగదు, పది మోటార్‌బైక్‌లు, ఆరు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు.

### ముక్కోటి ఏకాదశికి ముస్తాబైన విష్ణాలయం

మనుబోలు: ఈనెల 23వ తేదీన ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మనుబోలులోని శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవాలయం (విష్ణాలయం)ను విద్యుద్దీపాలతో ముస్తాబు చేశారు. ఇప్పటికే రంగులు వేసి సిద్ధం చేశారు. శనివారం వేకువజాము నుంచి భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసుకోవచ్చని ఆలయ ప్రధానార్చకుడు హనుమాచార్యులు గురువారం తెలిపారు.

# పేదల ఆరోగ్యానికి మరింత భరోసా



కొత్త ఆరోగ్యశ్రీ కార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

- కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

కొడవలూరు: డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని బలోపేతం చేసి పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం మరింత భరోసా కల్పించిందని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని నార్తురాజుపాళెం–1 సచివాలయంలో నూతన ఆరోగ్యశ్రీ కార్డులను ఎమ్మెల్యే గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.25 లక్షల వరకు వైద్య పరిమితి పెంచి పెను మార్పులు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కోటిన్నర కుటుంబాలకు కార్డులు పంపిణీ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఎప్పుడూ లేని విధంగా అత్యంత ప్రమాదకరమైన క్యాన్సర్‌కు కూడా చికిత్స అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. వ్యాధుల సంఖ్యను పెంచారన్నారు. ప్రజల ఆరోగ్యాలకు పూర్తిస్థాయిలో భరోసా కల్పిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. రూ.25 లక్షల వరకూ ఉచితంగా వైద్యం పొందేలా నూతన కార్డులను రూపకల్పన చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, ఎంపీపీ జి.జ్యోతి, జెడ్పీటీసీ పి.సరోజనమ్మ, సర్పంచ్ బి.సుప్రియ, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ పి.సుబ్రహ్మణ్యం, వైద్యాధికారి ఎం.రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి జి.జాలయ్య, నాయకులు కె.శ్రీనివాసులు రెడ్డి, ఎన్.మాణిక్యరావు, జి.జనార్దనరెడ్డి, ఎండీ కరిముల్లా, కె.మోహన్‌రావు పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తిని పెంచేలా చర్యలు

కోవూరు : గ్రామీణ ప్రాంతాల్లో పాల ఉత్పత్తిని పెంచేలా పాడి రైతుల్లో అవగాహన కల్పించాలని, దీనిపై పశు సహాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాగమణి అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల సమావేశ మందిరంలో పశు విజ్ఞానబడి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న పశుసహాయకులు రైతులకు ప్రభుత్వం అందించే వివిధ పథకాలపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర వేళల్లో పశువులకు వైద్య సేవలు అందించేలా పశు అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉందని, దీనిని రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా అవగాహన పెంచాలన్నారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణమూర్తి, వీఏఏ సజ్జాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగమణి

## ఎస్‌ఎఫ్‌ఐ నూతన కమిటీ ఎంపిక

నెల్లూరు(టౌన్): ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా 45వ మహాసభల్లో కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్ విచ్చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చర్చించి అనేక తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని 16 మందితో ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షుడిగా వెన్ను నరేంద్ర, కార్యదర్శిగా శ్రీహర్ష, ఉపాధ్యక్షుడిగా బాలాజీ సంతోష్, సహాయ కార్యదర్శులుగా చరణ్, కిరణ్, జిల్లా కమిటీ సభ్యులుగా ఉదయ్, మనోజ్, సుమన్, చక్రి, కిరణ్, బాషా, అజయ్ తదితరులు నియమితులయ్యారు.